# ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి

**మిర్యాలగూడ నవభూమి, మార్చి 16:-** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో మనుల అరుణ ఆధ్వర్యంలో ఇంకేంటి సర్వే నిర్వహించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ప్రకటించిందని అధికారంలోకి వచ్చి వాటిని విస్మరిస్తుందని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలు పూర్తిగా అమలు కావడం లేదని చెప్పారు. గ్రామాలలో వార్డులలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అందించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి భవిష్యత్తులో ప్రజా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం వన్ టౌన్ కార్యదర్శి డా.మల్లు గౌతమ్ రెడ్డి, నాయకులు కౌసల్య, లలిత, అరుణ,రావులమ్మ,లక్ష్మి,నర్సమ్మ, వీరయ్య,మంగమ్మ పాల్గొన్నారు.



## ఘనంగా లక్ష్మీనారాయణ స్వామి తెప్పోత్సవం

**స్వామివారికి పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్న డాక్టర్ రావుల మోహన్ రెడ్డి దంపతులు**





**భూదాన్ పోచంపల్లి-నవభూమి:** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రాత్రి స్వామివారికి తేప్పోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా కోనేరు ఏర్పాటుచేసి అందులో స్వామివారి ఉత్సవ విగ్రహ అలను సుందరంగా అలంకరింపజేసి స్వామివారికి వేద బ్రాహ్మణ మంత్రచారుల మధ్య కటాక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి డాక్టర్, రావుల మోహన్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ చైర్మన్ అంకం వినోద్ కుమార్ మోహన్ రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ అంకం మురళి ధర్మకర్తలు మోటే మహేష్, చేరాల సుధీర్, వేషాల మురళి, కూరపాటి బాబు, సకినాల నాగయ్య, గునిగంటి సుభాష్, పెద్దల ముత్యాలు, సైదా గాని రాములు, పోన మౌని కావ్య, వంగూరి బాలకృష్ణ, పాపని ముత్యాలు, కుసుమ వెంకటేష్, గోశిక శివకుమార్, జింకల కుమార్ ,మోశం శ్రీను, చెరుకు శ్రీకాంత్, బోడ సత్యనారాయణ, చేరాల శ్రీకాంత్, కోట మహేందర్ రెడ్డి ,చేరాల మహేందర్ ,శెట్టి మణికుమార్, చింతల శ్రీకాంత్, ఆలయ అర్చకులు మరి గంటి గిరిధర్చార్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 16:-** సుమారు 40-45 సంవత్సరాల వయస్సు గల మగ వ్యక్తి విష్ణుపురం- కొండ్ర పోలు రైల్వే స్టేషన్ల మధ్య దామరచర్ల యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ వెళ్లే రైల్వే గేట్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి ఆదివారం రైలు కింద పడి చనిపోయినాడు. మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు దీనిపైన నల్గొండ రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి.రామకృష్ణ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పైన తెలిపిన మృతుని గురించి ఏదైనా సమాచారం తెలిసినచో ఫోన్ నెంబర్లకు 8712658595,9701379708 ఇవ్వాలన్నారు

## ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి



**కల్వకుర్తి,మార్చ్ 16,నవభూమి:-** కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శంకుస్థాపనచేశారు. ఎమ్మెల్యేతలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామంలోని తమ నివాసంలో గ్రామస్తులతో ముచ్చటించారు. ఇందిరమ్మ గృహాలు రాని వారికి తప్పక కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన వారికి శంకుస్థాపన చేసి శుభాకాంక్షలు తెలియ జేసినారు. ఆయన వెంట వారి సోదరులు వెంకట రెడ్డి, నాయకులు రాజెందర్, నర్సింహ్మా,దశరధ రాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**కల్వకుర్తి,మార్చ్ 16,నవభూమి:-**స్పీకర్ గడ్డం ప్రసాద్ ని అవమానించే రీతిలో ప్రవర్తించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిదిష్టిబొమ్మ దహన నిర్వహించడం జరిగింది.టిపిసిసి,సిఎల్పీ ఆదేశాల మేరకే స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పిలుపు మేరకు కల్వకుర్తి మండల కేంద్రంలో మహబూబ్నగర్ చౌరస్తాలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.



### ఎపి సీఎం మనవడి దేవాన్ష్ చెస్ ఫాస్టెస్ట్ చెక్ మెట్

# నోబెల్ బుక్ వరల్డ్ రికార్డ్స్

- నోబెల్ బుక్ వరల్డ్ రికార్డ్స్ బద్దలు కొట్టిన మిర్యాలగూడ బుడతడు గుండా కార్తికేయ
- ప్రపంచ గ్రాండ్ మాస్టర్ కావాలి... బిసి కమిషన్ సభ్యులు సురేందర్
- చేసి నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్
- 9.40 నిముషాలలో 180 బోర్డులపై చెక్ మేట్






**మిర్యాలగూడ నవభూమి, మార్చి 16:-** నోబెల్ వరల్డ్ అఫ్ రికార్డ్స్ ప్రతినిధుల సమక్షంలో నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి ఎస్ఎన్డి ఫంక్షన్ హాల్ లో ఆదివారం డైమండ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చెస్ ఫాస్టెస్ట్ చెక్ మెట్ లో మిర్యాలగూడ పట్టణానికి ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు గుండా మహేష్, చంద్రకళ కుమారుడు పదేళ్ల ఐదో తరగతి విద్యార్థి గుండా కార్తికేయ వరల్డ్ అఫ్ రికార్డ్స్ ఘనత సాధించాడు. ఏర్పాటు చేసిన 180 చెస్ బోర్డులపై వేగవంతంగా పావులు కదుపుతూ 5,334 ప్రాబ్లమ్స్, కాంబినేషన్స్ అండ్ గేమ్స్ ఇన్ లాస్లో పోల్గార్ లో పజిల్స్ పరిష్కరించి ప్రపంచ రికార్డు సాధించాడు. నోబెల్ బుక్ అఫ్ రికార్డ్స్ ప్రతినిధులుగా అంతర్జాతీయ చెస్ క్రీడాకారులు ఆశ, అంకిత్ గౌడ్, అరవింద్ ల సమక్షంలో నోబెల్ బుక్ బాధ్యులు ఆన్ లైన్లో వీక్షించారు. మిర్యాలగూడ డైమండ్ చెస్ అకాడమీ నిర్వాహకులు, కోచ్ మాశెట్టి దివ్యశ్రీ కార్తికేయను తీర్చి దిద్దారు. చెస్ పట్ల కార్తికేయకున్న ఆసక్తి గమనించిన తల్లిదండ్రులు ఆన్ లైన్ లో కోచింగ్ ఇప్పించారు.గతంలో 12 నిమిషాలలో ఈ ఘనత సాధించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మనవడు మంత్రి లోకేష్ తనయుడు నారా దేవాన్ష్ పేరిట ఉన్న రికార్డును చిన్నారి కార్తికేయ చెరిపి వేసి సరికొత్త రికార్డును నెలకొల్పాడు. ఇప్పటి వరకు ఉన్న చెస్ చెక్ మెట్ లో మిర్యాలగూడ చిన్నారి బ్రద్ధలు కొట్టడం అభినందనీయమని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు తిరుమలగిరి సురేందర్ అన్నారు. చెస్ లో గ్రాండ్ మాస్టర్ గా రాణించాలని ఆయన అన్నారు. చిన్న వయసులోనే అత్యంత మేధస్సుతో ఆడే చదరంగంలో ప్రపంచ రికార్డు సాధించిన కార్తికేయను ప్రత్యేకంగా అభినందించారు. ఆటలు మరింత నైపుణ్యం పొంది ప్రపంచ గ్రాండ్ మాస్టర్ కావాలని ఆకాంక్షించారు. చిన్నారిని ప్రతిభావంతుడిగా తీర్చిదిద్దిన తల్లిదండ్రులను, కోచ్ దివ్యశ్రీని ప్రత్యేకంగా అభినందించారు. చెస్ ను రాష్ట్ర ప్రభుత్వం ఆదరించేలా తన వంతు సిఫార్సు చేస్తానని ఆయన అన్నారు. రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్ మాట్లాడుతూ చిన్నారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు అకాడమీ నెలకొల్పిన దివ్యశ్రీని, ప్రపంచ రికార్డు సాధించిన కార్తికేయను అభినందించారు. కార్తికేయను జర్నలిస్టులు ఖాజా హామీడుద్దీన్, ఎండి. అస్లాం, ఎండి. అయూబ్ అభినందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మాశెట్టి శ్రీనివాస్, గీత, పల్లి రామచంద్రరావు, లయన్స్ క్లబ్ సభ్యులు భాస్కర్ పాల్గొన్నారు. అనంతరం డైమండ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐ బ్యాంకు ద్వారా సుమారు 420 ఐ బాల్స్ సేకరించినట్టు కర్నాటి రమేష్ కమిషన్ సభ్యులు సురేందర్ కు వివరించారు. అదేవిధంగా మీల్స్ ఆన్ వీల్స్ డైమండ్ శ్రీను నిర్వహిస్తున్నట్టు తెలపగా సురేందర్ అభినందించారు. ఐ బ్యాంకు టెక్నీషియన్ రమేష్ ను సన్మానించారు.

### బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి

# శాసన సభ సభ్యత్వం రద్దు చేయాలి

- కాంగ్రెస్ పార్టీ దళిత సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకుల డిమాండ్
- కటిఆర్,జగదీశ్వర్ రెడ్డిల దిష్టి బొమ్మలు దహనం చేసిన నాయకులు
- స్పీకర్ గడ్డం ప్రసాద్ పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం





**కాటారం,మార్చి 16 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాటారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ,దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఉదయం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు కేటీఆర్, జగదీష్ రెడ్డి లు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ దళిత సంఘాలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా కేటీఆర్,జగదీశ్వర్ రెడ్డి ల దిష్టి బొమ్మలను దహనం చేశారు. జగదీశ్వర్ రెడ్డిపై కఠిన చర్యలు తీసు కోవాలని నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ను ఏక వచనంతో దూషిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి శాసనసభ సభ్యత్వం రద్దు చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రానికి దళితుల నే ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి అబద్ధపు హామీ లతో గద్దె నెక్కి ఆనాటి నుండి నేటి వరకు దళితు లను చిన్న చూపు చూస్తూ వారి స్వార్థ ప్రయోజ నాలకు మాత్రమే వారిని వాడుకుంటున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో దళిత వర్గాలను అన్ని రంగాలలో ముందుకు తీసుకు వెళ్ళడానికి నిదర్శనమే ఎస్సీ వర్గీకరణ అని తెలియజేసారు.అగ్ర కులస్థులం అనే గర్వంతో గడ్డం ప్రసాద్ శాసన సభాపతి గా ఉండగా అసెంబ్లీ కి రాకుండా దొర అహంకారాన్ని చూపిస్తున్నారు అని పేర్కొన్నారు.కేసీఆర్ చేస్తున్నటువంటి అహంకారాన్ని రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దళిత సంఘాల నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర తెలంగాణలో ఓపెన్ కాస్ట్‌లను రద్దు చేయాలి

**కాటారం,మార్చి 16 నవభూమి ప్రతినిధి:**ఉత్తర తెలంగాణలో ఉన్న ఓపెన్ కాస్టులను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ రాచమోని నాగభూషణ్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాతాల రాజన్న భవన్ లో తెలంగాణ ప్రజాప్రజా ఫ్రంట్ మూడవ మహాసభలను జిల్లా కో కన్వీనర్ దుబాసి పార్వతక్క అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం జరిగిన,ప్రజాస్వామిక తెలంగాణ రాలేదన్నారు. మొన్న కేసీఆర్ దొరల పాలన వస్తే నేడు రేవంత్ రెడ్డి పాలనలో రెడ్డిలు రాజ్యం ఏలు తున్నారని అన్నారు. పేదలకు నిధులు, నియామకాలు వచ్చి,ఆకలి రాజ్యం తీరాలంటే ప్రజా స్వామిక తెలంగాణ కోసం వామపక్షాలు కలిసి మరో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి కేంద్రంలో నల్ల,ఉప చట్టాలను తీసుకొచ్చి పేద,అణగారిన, దళిత,గిరిజన ప్రజలను అణచి వేసిందన్నారు.తెలంగాణలో వనరుల దోపిడీని అరికట్టి,స్థానిక ప్రజలకు అందేలా చూడాలన్నారు. కార్పొరేట్ విద్య,వైద్యం అరికట్టి,తెలంగాణలో పేద ప్రజలకు విద్య,వైద్యం ఉచితంగా అందించాలని కోరారు.ప్రాజెక్టుల పేరుతో కోట్ల ప్రజాధనం దుర్వి నియోగం అయిందని వాటిపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్ రమాదేవి, రాష్ట్ర కో కన్వీనర్ మోంతిని సంజీవ్ రావు,పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మదన కుమారస్వామి, ఎస్ఎస్ఏఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చారువాక, యువైఏఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్, టియుడబ్ల్యూజె (ఐజేయు) జిల్లా కోశాధికారి చింతల కుమార్ యాదవ్,సింగరేగి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర్ల గట్టయ్య, ఆర్ఎంపీ,పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి ముడుతనపల్లి ప్రభాకర్,విప్లవ రచయితల సంఘము కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బాలసాని రాజయ్య,సిపిఐ ఎంఎల్ రెబరెబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్,తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షుడు రత్న కిరణ్, సిపియుఎస్ ఐ జిల్లా కార్యదర్శి వావిలాల లక్ష్మన్ తోపాటు ఉద్యమకారులు,మేధావులు,ప్రజలు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ ప్రజా ఫ్రంట్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ కుమార్,ఉపాధ్యక్షురాలుగా కుడిమేత సరస్వతి, ప్రధాన కార్యదర్శిగా దుబాసి పార్వతి, సహాయ కార్యదర్శిగా మిణుగు నగేష్, కోశాధికారిగా రాగం విజయ్ కుమార్, అధికార ప్రతినిదిగా ఆకుల లలిత,కార్యవర్గ సభ్యులుగా ఎడ్ల శ్రీనివాస్,డబ్బేడ నగేష్,లావణ్య,ముదుతన పల్లి ప్రభాకర్,రాములు,శంకర్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.






## నిరుద్యోగులకు అండగా ఉంటాం: ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్-సీఓఓ: సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఉద్యోగాలు పొందిన మహిళలతో ప్రత్యేక సమావేశం**

**నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనే నా లక్ష్యం: సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**





**కల్వకుర్తి మార్చి 16,నవభూమి:-**ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఉద్యోగ అవకాశాలు పొందిన మహిళలతో ఆదివారం రోజు కల్వకుర్తి ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించినఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ -సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.ఈ సందర్భంగా,వారి అభిప్రాయాలను వినడం,ఉద్యోగ సంబంధిత అనుభవాలను పంచుకోవడం,భవిష్యత్ అవకాశాలపై మార్గదర్శనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం ద్వారా మరింత మంది యువతకు ఉపాధి కల్పించే దిశగా పని చేయాలని,నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ఫౌండేషన్ సంకల్పం అని తెలియజేస్తూ, ఉద్యోగ అవకాశాల కోసం శిక్షణా కార్యక్రమాలను నిర్వహించేందుకు ఈ నెల 25 వ తారీఖునసుంకిరెడ్డి మెగా జాబ్ మేళాతో పాటు మరిన్ని ప్రత్యేక ప్రణాళికలు రూపొందించనున్నామని ఈ సంధర్భంగా తెలియజేయడం జరిగింది.

## కల్తీ మద్యాన్ని సరఫరా చేసిన ప్రధాన నిందితుల పేర్లను మీడియా ముందు ప్రకటించి శిక్షించాలి

**సామాజిక సేవ యూత్ అధ్యక్షుడు రత్నం లక్ష్మణ్**



**మహాముత్తారం మార్చి16 నవ భూమి:** మహాముత్తారం మండ లంలో ఇటీవల జీరో మద్యాన్ని బెల్ట్ షాపులకు సరఫరా చేసిన ప్రధాన నిందితుల పేర్లను మీడియా ముందు ప్రకటించాలని యామన్ పల్లి సామాజిక సేవ యూత్ అధ్యక్షుడు రత్నం లక్ష్మణ్ ఆదివారం విలేకరుల సమావేశంలో ఎక్సైజ్ అధికారులను డిమాండ్ చేశారు. మండలంలో నడుస్తున్న ఓ వైన్ షాప్ వర్కర్లే మధ్యప్రదేశ్ నుండి మహాముత్తారం మండలానికి కల్తీ మద్యాన్ని సరఫరా చేసినట్లుగా ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు. మారుమూల పల్లెల్లో అమాయకపు ఆదివాసి గిరిజనులను పట్టుకోవడం కంటే.. అసలైన నిందితులను పట్టుకున్నప్పుడే ఎక్సైజ్ డిపార్టుమెంటు వృత్తికి న్యాయం జరిగినట్లని అన్నారు. రాజకీయ నాయకులు యువతను మద్యానికి ఆకర్షితుల చేసి ప్రజలను తాగుబోతుల చేస్తున్నారన్నారు. ఈ విషయాన్ని ప్రజలు మర్చిపోయారని అనుకోవద్దని, పత్రిక ప్రకటనలకే పరిమితం కాదని ఈ వారం రోజుల లోపల ప్రధాన నిందితులను అరెస్ట్ చేసి శిక్షించకపోతే వైన్ షాపుల ముందు కచ్చితంగా ఆందోళన మరియు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని లక్ష్మణస్వామి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవ యూత్ ఉపాధ్యక్షుడు రాజారామ్, యూత్ సభ్యులు రఘు, తరుణ్, అంతర్గం లక్ష్మి రాజ్, రవికృష్ణ, శేఖర్, మంజునాథ్ పాల్గొన్నారు.

## చిరుతల రామాయణంలో భాగంగా ధ్వజ స్థంభం ప్రతిష్ఠ



**కాటారం,మార్చి 16 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని గారెపల్లి గ్రామంలో ఆదివారం రోజున ఉదయం చిరుతల రామాయణం కార్యక్రమంలో భాగంగా ధ్వజస్థంభం ప్రతిష్టాపన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ స్థలంలో నెల రోజులుగా చిరుతల రామాయణం లోని సన్నివేశాలను నేర్చుకుని,అనంతరం పట్టాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ చిరుతల రామాయణ కార్యక్రమం నెల రోజులు జరుగుతుందని అందరూ సహకరించి విజయవంతం చేయాలని రామాయణం బోధించే పంతులు,చిరుతల రామాయణం నిర్వాహకులు తెలిపారు.కుల మతాలకు అతీతంగా,రాజకీయాలకు అతీతంగా అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రామాయణ పంతులు,భక్తులు ,గ్రామ ప్రజలు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

